నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

ఆదివారం 29 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 29, 2023

JOGULAMBA GADWAL

పేజీలు PAGES : 12


- పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- ఒకరు 4 నామినేషన్ సెట్లు వేయవచ్చు..
- అభ్యర్థితోపాటు నలుగురే అనుమతి
- రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సమీక్ష

8



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

# నామినేషన్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

- బారికేడ్లు సిద్ధం చేయాలి: కలెక్టర్ క్రాంతి



బస్సాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల

## ప్రగతిని చూసి ఓటెయ్యండి..

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పేదలకు వరం..
- అని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

నియోజకవర్గంలో జరిగిన ప్రగతిని చూసి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కోరారు. శనివారం రాత్రి గద్వాల మండలంలోని బస్సాపురం, లత్తిపురం, బీరెల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రచారంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన బీరెల్లిలో వాల్మీకి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో పేదలకు వరమని, మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు.

- గద్వాల రూరల్, అక్టోబర్ 28

# మొండిచేయి

## కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు

కాంగ్రెస్ 'హస్త'వ్యస్తంగా మారింది. అధిష్టానం 45 మందితో అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించడంతో పార్టీలో అసమ్మతి భగ్గుమన్నది. ఇప్పటికే మొదటి విడుత కేటాయింపులో టికెట్లు దక్కని వారి నుంచి ఆగ్రహజ్వాలలు రగులుతుండగా.. తాజాగా రెండో విడుతతో అసమ్మతికి ఆజ్యం పోసినట్లైంది. సర్వేల్లో గెలుస్తారని ప్రకటించిన వారి పేర్లు గల్లంతు కావడంతో ఆశావహులు నిరాశకు గురయ్యారు. జడ్చర్లలో ఎర్రశేఖర్‌కు, దేవరకద్రలో ప్రదీప్‌గౌడ్‌కు రెడ్ సిగ్నల్ ఇవ్వగా.. వనపర్తిలో మేఘారెడ్డికి, మక్తల్ సీటు ఆశించిన సీతమ్మకు ఊహించని షాక్ తగిలింది. దీంతో పార్టీ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్యారాచూట్ నేతలకు టికెట్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగం జనార్దన్‌రెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. తన జీవితంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి రాలేదన్నారు. వెంటనే అభ్యర్థులను మార్చాలని అధిష్టానానికి అందరూ అల్టిమేటం జారీ చేశారు. గెలిచే సత్తా ఉన్నా.. తమకు టికెట్లు ఎందుకు కేటాయించలేదని నిలదీశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే అన్యాయం చేశారని ఆవేదన చెందారు. ఏది ఏమైనా వారికి మద్దతిచ్చేది లేదన్నారు. అవసరమైతే కాంగ్రెస్ రెబల్స్‌గా రేసులో ఉంటామని కొందరు చెబుతుండగా.. మరికొందరు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

- మహబూబ్‌నగర్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- ఎర్రశేఖర్, సీతమ్మ, ప్రదీప్‌గౌడ్, మేఘారెడ్డికి షాక్
- సర్వేల్లో గెలుస్తారన్న వారి పేర్లు గల్లంతు
- టికెట్లు కేటాయించకపోవడంతో తీవ్ర అసహనం
- అభ్యర్థులను మార్చాలని అధిష్టానానికి అల్టిమేటం
- రెండో విడుత టికెట్ల జాబితాతో ఆశావహుల నిరాశ
- రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..



- గెలిచే సత్తా ఉన్నా.. టికెట్లు ఎందుకివ్వలేదని ఎక్కడికక్కడ నిలదీత
- అన్యాయం చేశారని అసమ్మతి నేతల ఆగ్రహం
- భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరికలు
- చిన్నారెడ్డికి మద్దతిచ్చేది లేదన్న మేఘారెడ్డి వర్గం
- అయోమయంలో హస్తం పార్టీ శ్రేణులు

ధరూరులో సాగవుతున్న వేరుశనగ పంట



## విస్తరిస్తున్న 'ఆరుతడి' సాగు

సెంటర్ స్ప్రెడ్‌లో..

- పత్తి, వరితోపాటు వాణిజ్య పంటలు
- ఆహార పంటలపై పెరిగిన ఆసక్తి
- ఉత్పత్తులకు మార్కెట్లో డిమాండ్
- తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు
- నీటి పొదుపులో భాగస్వాములవుతున్న అన్నదాతలు